క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

సంగెం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8న మండల స్థాయిలో నారి శక్తి పురస్కారాలను అందజేయనున్నట్లు సెర్ప్ సీసీ బొజ్జ సురేష్ ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో సాధికారత, అభివృద్ధికి కృషి చేసిన మహిళలు, మహిళా సంఘాల సభ్యులకు, విద్యా, వైద్యం, సామాజికసేవ, సంగీతం, సాహిత్యం, నృత్యం, ఆధ్యాత్మికం, పారిశ్రామిక, వ్యాపార రంగాలు, ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల్లో పని చేస్తు రాణిస్తున్న వారి సేవలకు పురస్కారాలు అందజేస్తారని అన్నారు. దరఖాస్తులు ఈ నెల 7వ తేదీలోగా 80082 00870 నంబర్ వాట్సప్‌కు తమ వివరాలను పంపించాలని ఆయన కోరారు.

రోడ్ల నిర్మాణానికి కృషి

వరంగల్ (పర్వతగిరి) : రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రత్యేక కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్ అన్నారు. ఈ మేరకు మండలంలోని చింత నెక్కొండ పరిధిలో క్రషర్ దగ్గర మెయిన్ రోడ్డు నుంచి తూర్పుతండా వరకు రూ.50లక్షలతో మెటల్ రోడ్డును శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మనోజ్‌గౌడ్, సర్పంచ్ గటిక సుష్మమహేష్, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, తూర్పుతండా సర్పంచ్ రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ఖానాపురం : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, సర్పంచ్ గొర్రె కవిత అన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అశోక్‌నగర్‌లో గల అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ, పంచాయతీ కార్యదర్శి అబేదా పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి సన్మానం



నల్లబెల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని లెంకాలపల్లి శివారు గొల్లపల్లి అంగన్‌వాడీ టీచర్ ఆకుల సునీత, ఆయా గాదం రాజమ్మను అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలతో కలిసి స్థానిక సర్పంచ్ మేకల లక్ష్మి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్, ఆయా అందిస్తున్న సేవలను వారు కొనియాడారు.

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణ పనులను శుక్రవారం చేపట్టారు. పురోహితులు వీరభద్రచార్యులు ప్రత్యేక పూజలు చేయగా.. సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ విజయ, ఉప సర్పంచ్ రమేష్, స్థలదాత సూరబోయిన రాంబాబులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులపెద్దలు కృష్ణంరాజు, నటరాజ్, రాంబాబు, కొమ్మాలు, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'వనిత వ్యాపార వృద్ధి'ని వినియోగించుకోవాలి



వర్ధన్నపేట : మహిళలను వ్యాపారంలో ప్రోత్సహించడానికి వనిత వ్యాపార వృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్, సీసీ గోలి కొమురయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో గ్రామైక్య సంఘం సహాయకులకు బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఒక్కొక్కరికి రూ. 20 వేల చొప్పున వ్యాపార అభివృద్ధి రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ సదస్సులో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, క్యాషియర్ సాయికృష్ణ, వీఓఎలు దయాకర్, సుమన్, శోభ, స్రవంతి, పద్మావతి, ఆకుల స్రవంతి, రమ, రమ్య తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలుపుతున్న పీఓడబ్ల్యూ నాయకులు



నర్సంపేట రూరల్: మాధన్నపేటలో..



రాయపర్తి: జాతీయ రహదారిపై రాస్తారోకో



సంగెంలో వంటా వార్పు..

ప్రజలపై భారం మోపుతున్న కేంద్రం

నర్సంపేట : పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గడిచిన ఎనిమిది సంవత్సరాల కాలంలో గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుకుంటూ పోతోందన్నారు. దేశ సంపదనంతా కార్పొరేట్ కంపెనీలు, పెత్తందారులకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్ ధరలు విపరీతంగా పెంచి దేశ ప్రజలను నిలువునా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు ఈర్ల పద్మ, నాయకురాళ్లు బొర్ర సుశీల, శివరాత్రి స్వప్న, మేక దేవేంద్ర, దనం వనక్క, గంగరబోయిన విజయ, మేక సుజాత, శోభ, వసంత, రాధిక, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపుతోందని ఎంసీపీఐ(యూ) డివిజన్ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. ఈ మేరకు మండలంలోని మాధన్నపేటలో ఎంసీపీఐ(యూ) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెట్రో ధరలు ఆకాశాన్నంటి నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలు వచ్చి సామాన్య ప్రజానీకం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశెట్టి సదానందం, అనుమాల రమేష్, గాదగోని బాబు, కేశెట్టి శ్రీనివాస్, పక్కల రాజమౌళి, కర్నె సాంబయ్య, కేశెట్టి అనసూర్య, ఆకుల రాజేందర్, గుర్రం రవి, కొత్తపెల్లి ఐలయ్య, కొత్తకొండ నర్సయ్య, దానం రాజయ్య, నాతి చిన్న కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరను తగ్గించాలి

వరంగల్ (పర్వతగిరి) : వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమలపంతులు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ ఏకాంతంగౌడ్, మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

ఖానాపురం : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సుభాషినికి వినతిత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గ్యాస్ ధర పెరుగుదలపై బీఆర్ఎస్ నిరసన

సంగెం : వంట గ్యాస్ ధరను పెంచడంతో బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్‌లో కట్టెల పొయ్యిపై వంటలు చేసి నిరసన తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు సాగర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గుండేటి బాబు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గీసుకొండ: కొనాయమాకుల వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో..

గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని ఎంసీపీఐయూ మండల కార్యదర్శి ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తీగరాజుపల్లి చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో గోనే రాంచందర్, రౌతు శ్రీను, ఎనబోతుల సాంబయ్య, రమేష్, జితేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఎస్పీ ఆధ్వర్యంలో వంట గ్యాస్ ధరల పెంపుపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఎల్తూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అంజద్ పాష, ప్రధాన కార్యదర్శి వేల్పుల రఘు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే కట్టెల పొయ్యితో వంటావార్పు

గీసుకొండ : బీజేపీ సర్కార్ వంట గ్యాస్ ధరలను పెంచి పేదలకు కష్టాలు తెచ్చిపెడుతోందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని కొనాయమాకుల బస్‌స్టాప్ వరంగల్-నర్సంపేట రహదారిపై ధర్నా చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపుల రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ రోడ్డుపై కట్టెల పొయ్యితో వంట చేశారు. జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, చల్లా వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు డోలు రాధాబాయి, బోడకుంట్ల ప్రకాశ్, అంకతి నాగేశ్వర్‌రావు, బాబు, ఎంపీటీసీ వీరారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరను తగ్గించాలని రాస్తారోకో

రాయపర్తి : గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని కోరుతూ మండలకేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన వ్యక్తం చేశారు. కట్టెల పొయ్యిపై వంట చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ డౌన్‌డౌన్ అంటూ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రామచంద్రారెడ్డి, వల్లపు వెంకటేశ్వర్లు, పూస మధు, ఎండీ నయీం, రామారావు, వనజారాణి, గారె నర్సయ్య, ఐత రాంచందర్, మహిళలు పాల్గొన్నారు.



ఖానాపురం: వినతిపత్రం అందిస్తున్న నాయకులు



సంగెం: ఎంసీపీఐయూ నాయకుల నిరసన



పర్వతగిరిలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా



సంగెం: నిరసన వ్యక్తం చేస్తున్న బీఎస్పీ నేతలు

పనులు త్వరగా పూర్తిచేయండి



పనులు పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి బాలకృష్ణ

చెన్నారావుపేట : మన ఊరు–మన బడి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు మండలంలోని చెన్నారావుపేట, ఖాధర్‌పేట, గొల్లపల్లి, జల్లీ పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించి, అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం హెచ్‌ఎం, సర్పంచ్, కాంట్రాక్టర్‌లకు సూచనలు ఇచ్చారు. పనులు నిర్లక్ష్యంగా చేయకుండా నాణ్యతతో చేయాలని, చేసిన పనులకు బిల్లులు పడే విధంగా కృషి చేస్తానన్నారు. పనుల వివరాలను ఫొటోలతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ ఉంద్రాతి సృజన్‌తేజ, హెచ్‌ఎంలు సరళ, రజిని, కట్టస్వామి, ఇంద్రయ్య, ఈర్య, ఉపాధ్యాయులు రవి, ఉమశంకర్, సుధాకర్, సీఆర్‌పీ సంపత్‌లు ఉన్నారు.

కోడలిపై వేడి నీళ్లు పోసిన అత్త

ఖానాపురం : కోడలిపై అత్త వేడి నీళ్లు పోసి గాయపర్చిన సంఘటన మండలంలోని రంగాపురంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రంగాపురం గ్రామానికి చెందిన సంధ్యకు అత్తకు మధ్య కొంత కాలంగా తగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మరోసారి గొడవ చోటు చేసుకుంది. దీంతో కోపోద్రిక్తురాలైన అత్త దాడికి పాల్పడింది. ఆ తర్వాత కాగుతున్న నీటిని సంధ్యపై పోయడంతో ఒళ్లంతా కాలిపోయి తీవ్ర గాయాలపాలైంది. గమనించిన స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతుంది. ఇదే విషయంపై ఎస్సైని వివరణ కోరగా సంఘటన జరిగిన విషయం వాస్తవమేనని, ఫిర్యాదు ఇంకా అందలేదని తెలిపారు.

హర్షనీయం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని రాజపల్లిలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయడం హర్షనీయమని సర్పంచ్ నామాల భాగ్యమ్మ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కళావతి, జెడ్పీటీసీ కోమాండ్ల జయమ్మ, నామాల సత్యనారాణ, నూనె నిర్మల, వార్డు సభ్యులు, నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

'వ్యవసాయ రంగంలో తీవ్ర నష్టం'

ఖానాపురం : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం తీవ్రమైన నష్టాల్లోకి కూరుకుపోతోందని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ మూడో సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీ వేదికగా అనేక పోరాటాలు సాగాయన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతుల ప్రయోజనాలను గాలికి వదిలేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సంఘం బాధ్యులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, సారంగపాణి, మల్లయ్య, భద్రాజి, వెంకన్న, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, సాంబరాతి మల్లేషం, సురేష్, వెంకటస్వామి, సుమన్, బిక్షపతి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



వర్ధన్నపేట: ఉపాధ్యాయులతో విద్యార్థులు



ఖానాపురంలో..

వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు సబ్జెక్టుల వారీగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా ఎ.సాయిచరణ్, హెచ్‌ఎంగా సీహెచ్.సాత్విక, ఉపాధ్యాయులుగా పి.రోహిత్, వసంత, మిషాపాల్, రుచిత, విశ్వాస్, బాలాజీ, విఘ్నేష్, భరత్, శివ తమ విధులు చక్కగా నిర్వర్తించి ఉపాధ్యాయుల నుంచి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉషారాణి, ఎ రాజు, బి వీరస్వామి, విజయ్, ఎం రాజు, అరుణదేవి, ఎండీ జావీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధనలు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేఖ, రజితాదేవి, రజిత, ప్రసూన, గౌసియా, శోభారాణి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను సంరక్షించాలి



మొక్క నాటి నీరు పోస్తున్న సీఐ హథీరాం నాయక్

నెక్కొండ : మానవ జాతి మనుగడకు దోహదపడుతున్న వన్యప్రాణులను సంరక్షించాలని నెక్కొండ సీఐ హథీరాం నాయక్ అన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సీఐ మొక్కలు నాటి, మాట్లాడారు. అడవులు జీవ కోటికి దేవుడు ప్రసాదించిన సంపద అన్నారు. అడవులను అభివృద్ధి చేసుకోవడం మానవాళి మనుగడకు ఎంతో అవసరమన్నారు. మానవుల తప్పిదాలతో అడవులు అంతరించి పోతున్నాయని ఆయన చెప్పారు. దీంతో వన్యప్రాణులు అడవులను వదిలి జనారణ్యాలలో తిరుగుతున్నాయని పేర్కొన్నారు. వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య, పోలీసులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ ' ఉద్యోగ అవకాశాలపై శిక్షణ

నర్సంపేట : పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. టాస్క్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. హిందుస్థాన్, కోకాకోలా, బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ శిక్షకుడు బోధి సత్య కుందు పాల్గొని క్యాంపస్ టూ కార్పొరేట్ అనే అంశంపై శిక్షణనిచ్చారు. ఇంటర్వ్యూకి ఎలా సిద్ధపడాలి, ఎలా ఎదుర్కొవాలి, టీం వర్క్ ఎలా చేయాలో వివరించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు అవకాశాల గురించి వివరించారు. టాస్క్ రీజినల్ మేనేజర్ రామకృష్ణ, ప్రోగ్రాం టీపీఓ జి.అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న బోధి సత్య కుందు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాయపర్తి : మండలంలోని ఊకల్, రాయపర్తి, సన్నూర్, బురహాన్‌పల్లి, మహబూబ్‌నగర్, జయరాంతండా, కాట్రపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలని కోరారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

నర్సంపేట : నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామ శివారు పట్టణ గురుకుల పాఠశాలలో శ్రీఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవిసుభద్ర శుక్రవారం విద్యార్థులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఇసాక్, రాజు, రమేష్, నరేష్, రవీందర్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన గ్రామస్తులు

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు, ఆర్‌అండ్‌ఆర్‌కాలనీ గ్రామస్తులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి తమ సమస్యలను వివరించినట్లు తెలిపారు. శుక్రవారం మంత్రిని కలిసి డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, సర్పంచ్‌లు చిన్నాల తారశ్రీరాజబాబు, చెడుపాక కుమారస్వామి, గారె కిరణ్, బందు రాజు, గారె సాయిలు, వెంకన్న, సైదులు, భద్రయ్య, మహేందర్, కన్నెకంటి శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా జగన్ నాయక్, నాగపురి సోమయ్యగౌడ్ కడియం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నియామకం



శ్రీధర్

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణ పరిధిలోని డీసీ తండాకు చెందిన అంగోత్ శ్రీధర్‌ను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్‌గా నియమించినట్లు రాష్ట్ర కో ఆర్డినేటర్ పట్టెం నవీన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక పాలనపై అవగాహన కల్పించి వారిని చైతన్యం చేస్తానన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వరంగల్ (పర్వతగిరి) : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్-2 శిక్షణలో భాగంగా మండలంలోని శ్రీనగర్ గ్రామపంచాయతీలో ఇంటింటి సర్వే పూర్తి చేసుకొని శుక్రవారం సామాజిక చిత్రపటాన్ని వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని సూచించారు. శిక్షకులు శ్రీనివాస్, ఐకేపీ శ్రీనివాస్, ఎంఐఎస్ కుమార్, టీఏ సురేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ

రాయపర్తి : మండలంలోని సన్నూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సర్పంచ్ నలమాస సారయ్య ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేసినట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహ ఏర్పాటులో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నపాక ఎల్లయ్య, వార్డు సభ్యులు చిన్నపాక నర్సయ్య, చిన్నపాక రేణుకరాజు, సూర సంపత్, యాకమల్లు, ముఖేష్, బిక్షం, రామ్మూర్తి, వెంకన్న, రవీందర్, రవికిరణ్, శ్రీను, యాకయ్య, మహేష్, శ్రీకాంత్, హరీష్, మల్లేష్, యాకస్వామి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపురం : మండల కేంద్రానికి చెందిన పాలిపాక చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాన్ని ఎంపీపీ ప్రకాశ్‌రావు శుక్రవారం పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆయన వెంట భూస అశోక్‌యాదవ్, బాలునాయక్, రాము, అనిల్, రమేష్, రాజన్న పాల్గొన్నారు. అలాగే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, శాఖమూరి హరిబాబులు క్వింటా బియ్యం అందజేశారు.

విద్యుత్ మోటర్ అపహరణ

చెన్నారావుపేట : మండలంలోని పుల్లయ్యబోడు గ్రామ శివారు దేశ్లా తండాకు చెందిన గుగులోత్ బాలు వ్యవసాయ మోటర్ అపహరణకు గురైంది. గ్రామ శివారులోని వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటర్‌తో మొక్కజొన్న పంటకు నీరు పెడుతున్నట్లు తెలిపారు. బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తన మోటర్‌ను దొంగిలించారని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు రూ.50వేల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మోటర్‌ను అపహరించిన వ్యక్తులను గుర్తించి న్యాయం చేయాలని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శిథిలావస్థలో పశువైద్యశాల

- వర్షం వస్తే తప్పని ఇబ్బందులు
- భవనం మంజూరు చేయాలని వేడుకోలు



నెక్కొండ : మూగజీవాలకు వైద్యం అందించే ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకుంది.. దీంతో పశువుల యజమానులు వైద్యం కోసం ఆస్పత్రికి రావాలంటే భయపడుతున్నారు. అలాగే వైద్యసిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. రికార్డులు, సామగ్రి, మందులను భద్రపరిచేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఇక వర్షం వస్తే అంతే సంగతులు.. గదులలో వర్షపు నీరు నిలిచి వైద్య సేవలకు ఆటంకం ఏర్పడుతోంది. విలువైన సామగ్రి వర్షార్పణం అవుతోంది. నెక్కొండ మండల కేంద్రంలోని పశువుల ఆస్పత్రి పరిస్థితి అధ్వానంగా ఉంది. పశువులకు సకాలంలో వైద్య సేవలందించే పశు వైద్య కేంద్ర భవనం శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులూడితున్నాయి. కిటికీలు, దర్వాజలు వర్షం కారణంగా తడిసి చెదలు పడుతోంది. మందులు నిల్వచేసేందుకు వీలు లేకుండా ఉంది. చిన్నపాటి రెండు గదులు నీటితో నిండిపోయి కార్యాలయ రికార్డులు, ఫర్నీచర్ తడుస్తోంది. పలుమార్లు అధికారులకు నివేదించినా ఫలితం లేదని వైద్యసిబ్బంది, రైతులు వాపోతున్నారు.

ఇబ్బందిగా ఉంది



ఆస్పత్రికి పశువులను తీసుక వస్తే ఇబ్బందిగా ఉంది. వైద్యశాల శిథిలావస్థలో ఉండడంతో సిబ్బంది భయం భయంగా గడుపుతున్నారు. గదుల్లోకి విష సర్పాలు సైతం వచ్చిన సందర్భాలున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనం నిర్మించాలి.

– ఎం.కమలాకర్, రైతు, నెక్కొండ

ప్రతిపాదనలు పంపాం..



నూతన భవన నిర్మాణానికి 2018లో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. ఈ ప్రతిపాదనల మేరకు ఆస్పత్రి అభివృద్ధి పనుల కోసం రూ. 2.50 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులను భవనం పైకప్పు, బాత్‌రూం, ఇతర పనులకు వెచ్చించారు. పనులు చేపట్టినప్పటికి ఫలితం లేదు. వర్షం వస్తే ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల నూతన భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ.. ప్రతిపాదనలు పంపాం.

– మమత, పశు వైద్యాధికారి, నెక్కొండ